# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# ఖమ్మం

శనివారం 25 నవంబర్ 2023
SATURDAY, NOVEMBER 25, 2023

KHAMMAM

పేజీలు : 12
PAGES


## పేలిన ట్రాన్స్‌ఫార్మర్లు, కాలిన మోటర్లు తప్ప ఏముండె ..



నాటి కాంగ్రెస్ పాలనలో పేలే ట్రాన్స్‌ఫార్మర్లు, కాలే మోటర్లు తప్ప ఏముండె. ఆరు గంటల కరెంటు చెప్పడే తప్ప ఇచ్చింది లేదు. గంటైనా కరెంటు ఉండేటిది కాదు. ఇయ్యాల మల్ల మూడు గంటల కరెంటు సాలు అంటున్నరు. నాడు సరిగ్గా కరెంటు ఇయ్యక లైన్లు సరిగా లేక ఎప్పుడు కరెంటు పోతదోనని ఆదరాబాదరాగా అందరూ ఒక్కసారే మోటర్లు వేస్తే టపాసులు పేలినట్లు ట్రాన్స్‌ఫార్మర్లు పేలేటియి. మల్లా ట్రాన్స్‌ఫార్మర్ కావాలంటే ఇచ్చేటోల్లు కాదు. రైతులంతా కలిసి ట్రాక్టర్ పెట్టుకుని పోయి చేనికాడికి తీసుకొస్తే దాన్ని పెట్టడానికి కరెంటోల్లు వచ్చేటోల్లు కాదు. ఒక్కోసారి రైతులు చందాలు ఏసుకుని ట్రాన్స్‌పార్మర్లు కొనేటోల్లు. కరెంటు మల్లా మల్లా వచ్చి పోతుంటే మోటర్లు కాలిపోతుండేయి వాటిని బాగు చేయించలేక యాష్టకొచ్చేది. సీఎం కేసీఆర్ సారు వచ్చినంకనే కరెంటు మంచిగుంటున్నది.. ఏ కష్టం లేకుండా పంటలు పండిచుకుంటున్నం... మల్లా ఆ సారు వస్తేనే బాగుంటుంది. మా మద్దతు బీఆర్ఎస్‌కే..

*- మండెపూడి పద్మారావు, రైతు, చిరుమర్రి, ముదిగొండ మండలం*




## ప్రజల మధ్యే ఉంటా.. సేవకుడినై పనిచేస్తా

- కాగితాలకే పరిమితమయ్యే వాగ్దానాలు నేను చేయను
- ప్రజలకు ఉపయోగపడే ప్రతి పనిని చేసి చూపించా..
- రహదారులు నిర్మించా.. సర్కార్ దవాఖానలను బలోపేతం చేశా
- సత్తుపల్లికి నర్సింగ్, పాలిటెక్నిక్ కళాశాలలు తీసుకొచ్చా..
- ప్రజలే నన్ను గెలిపించుకుంటారు: ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య

వివరాలు 2లో..

### దశాబ్దాల కాంగ్రెసోళ్ల పాలనలో కడగండ్లే

- నాడు పంటకు నీరు పెట్టేందుకు నిత్యం పడిగాపులే
- ఎక్కడ చూసినా కాలిపోయిన మోటర్లు.. పేలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లే..
- కంటి నిండా కునుకుండదు.. కరెంటోళ్ల జాడుండదు..
- 'భూమాత'తో భూయాజమాన్యం 'హస్త'గత సమాప్తం
- కాంగ్రెస్ నేతల హామీలపై కన్నెర్ర చేస్తున్న రైతాంగం



# చెయ్యికి పెత్తనమిస్తే చేటు

## కరెంటు ఖతమైతది.. 'ధరణి' మట్టిల కలుస్తది

మధ్య పేజీలో..

దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో రైతులు నరకయాతనపడ్డారు. పంటలు సాగు చేసుకోవాలంటే నీళ్లు, విద్యుత్, ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పరికరాలు, పనిముట్లు ఇచ్చిన పాపాన పోలేదు. అరకొరగా పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పించలేదు. అప్పులపాలైనా పట్టించుకోలేదు. ఆత్మహత్యలు చేసుకున్నా కన్నెత్తి చూడలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం పంటలకు పుష్కలంగా సాగునీరు ఇస్తున్నది. 24 గంటల పాటు కరెంటు సరఫరా చేస్తున్నది. సీజన్‌కు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచుతున్నది. సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు అందిస్తున్నది. ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తోంది. రైతుబంధు ద్వారా సీజన్‌కు ముందే పంట పెట్టుబడికి సాయం అందిస్తున్నది. రైతుబీమాతో రైతు కుటుంబాలకు భరోసా కల్పిస్తున్నది. ధరణి పోర్టల్‌తో భూములకు భద్రత కల్పిస్తూ.. దళారుల ప్రమేయం లేకుండా రిజిస్ట్రేషన్లు చేయిస్తూ.. పైసా ఖర్చు లేకుండా పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నది. దీనిని జీర్ణించుకోలేని కాంగ్రెస్ నేతలు పూటకో చోట, నోటికొచ్చిన వాగ్దానాలు చేస్తున్నారు. మూడు గంటల కరెంటుతోనే పంట పండించుకోవచ్చని.. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని.. 24 గంటల కరెంటు దండగని ఉచిత సలహాలు ఇవ్వడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మూడు గంటల విద్యుత్ మూలకు సరిపోదని, భూమాత పోర్టల్‌తో దళారీ వ్యవస్థను తేవాలని చూస్తున్నదని మండిపడ్డారు.. మునుపటి రోజులు మళ్లీ వద్దని, నిత్యం మా మేలుకోరే కేసీఆరే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని, బీఆర్ఎస్‌కే మా మద్దతు ఉంటుందని చెబుతున్నారు. *- ఖమ్మం, నవంబర్ 24 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

## ఖమ్మాన్ని అగ్రభాగాన నిలబెడతా..

- మరో అవకాశమిస్తే పెద్ద నగరాల మాదిరి తీర్చిదిద్దుతా..
- ఇప్పటికే సాంకేతికతను జోడించి చెత్త సేకరణ చేస్తున్నాం..
- ఖమ్మం డివిజన్ల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి అజయ్



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న పువ్వాడ అజయ్‌కుమార్

వివరాలు 12లో..



12

పోలెపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందాళ, పక్కన ఎంపీ నామా, తాతా మధు

## 'పొంగులేటి' ఓ బందిపోటు దొంగ

పాలేరుకొచ్చి పచ్చటి పల్లెల్లో చిచ్చులు పెడుతున్నాడు

ఖమ్మం రూరల్ ప్రచారంలో నామా, తాతా మధు

అర్హులందరికీ దళితబంధు: బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ

## బీఆర్ఎస్‌తోనే మధిర అభివృద్ధి సాధ్యం

- ముదిగొండ పర్యటనలో బీఆర్ఎస్ అభ్యర్థి కమల్‌రాజు

11



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్‌రాజు